LVPEI
So that all may see
L V Prasad Eye Institute

ప్రెస్ రిలీజ్

# ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ విజయవాడలో శస్త్రచికిత్స కేంద్రం ఐ బ్యాంక్ మరియు ఆక్యులరిస్ట్రీ ప్రారంభం

### ఈ నూతన సౌకర్యాలు ఆంధ్రప్రదేశ్ ప్రజల కంటి సంరంక్షణ అవసరాలు తీర్చనున్నాయి

**విజయవాడ, అగష్టు 18 2018 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి **శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు** ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ (ఎల్‌విపిఇఐ), కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్, విజయవాడలో 18 ఆగష్టు 2018న నూతన కార్య క్రమాలను మరియు సదుపాయాలను ప్రారంభించారు. ఈ సదుపాయాలలో లౌరస్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యతో **ఆప్తల్మాలిక్ సర్జికల్ సెంటర్,** తేజ్ కోహ్లి ఫౌండేషన్ మద్దతుతో **తేజ్ కోహ్లి ఐ బ్యాంక్** మరియు **సెంటర్ ఫర్ అక్యలరిస్ట్రీ సర్వీసెస్** ఉన్నాయి.

ఎల్‌విపిఇఐ నెట్‌వర్క్‌లోని టెర్టియరీ క్యాంపస్‌లలో నాలుగవది అయిన, విజయవాడలోని తేజ్ కోహ్లి ఐ బ్యాంక్ నూతన ప్రాంగణంలోకి మారింది. ఆంధ్రప్రదేశ్‌లో నేత్ర దానాలను మరింత పెంచడానికి మరియు ఈ ప్రాంతాన్ని కార్నియల్ అంధ్వత్వం నుండి విముక్తం చేయడానికి ఈ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. కార్నియా సేకరణ, మూల్యాంకనం మరియు పంపిణీ వంటి అన్ని ముఖ్య విధులను ఈ ఐ బ్యాంక్ నుండే నిర్వహిస్తారు. ఇప్పటివరకు ఈ ఐ బ్యాంక్ 1053 కార్నియాలను సేకరించింది.

అనుకూలీకరించిన అక్యులర్ ప్రొస్థెసిస్ తయారు చేయడంలో అవసరమైన సెంటర్ ఫర్ అక్యులరిస్ట్రీ సేవలను అందిం చేందుకు పూర్తి అత్యాధునిక సదుపాయాలు కలిగిన అక్యులర్ ప్రొస్థెటిక్ క్లినిక్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి. గాయం, శస్త్రచికిత్స, క్యాన్సర్ లేదా కన్ను కుంచించుకుపోయిన లేదా కన్ను దెబ్బతిన్న రోగులు, పుట్టుకతో కన్ను కోల్పోయిన లేదా అసాధారణంగా చిన్న పరిమాణంతో కంటితో దృశ్యం చూడలేని రోగులలో అమర్చేటటువంటి ఒక కృత్రిమ కన్నును అక్యులర్ ప్రోస్థెసిస్ అని అంటారు. అక్యులర్ ప్రొస్థెసిస్ అమర్చడం ద్వారా వారి బాహ్య రూపం మెరుగై ఆ రోగులలో ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించడానికి సహాయపడుతుంది.

విజువల్ ఎవోక్‌డ్ పొటెన్షియల్, ఎలక్ట్రో-రెటినోగ్రామ్, డార్క్ అడాప్టేషన్, మల్టీఫోకల్ ఎలక్ట్రో-రెటినోగ్రామ్ వంటి కంటికి నిర్వహించే ఎలక్ట్రో సైకలాజికల్ పరీక్షలకు అవసరమైన అత్యాధునిక సదుపాయాలు కలిగిన అక్యులర్ ఎలక్ట్రో సైకాలజీలాబోరేటరీ ఇటీవలే ఇనిస్టిట్యూట్‌కు అదనంగా చేరడం జరిగింది. అనేక వ్యాధులలో కంటియొక్క ఎలక్ట్రికల్ ప్రక్రియ అనేది మార్పులు చెందుతుంటుంది, ఈ లాబోరేటరీలోని అత్యాధునిక మెషీన్లు వ్యాధి ప్రారంభంలో ఉండే ఎంతో సూక్ష్మమైన మార్పులను అవి భిన్న వ్యాధి లక్షణాలకు మారకముందే వాటిని గ్రహించగలగుతాయి.

2011 ఫిబ్రవరిలో స్తాపించబడిన విజయవాడ కోడె వెంకటాద్రి చౌదరి (కెవిసి) క్యాంపస్, ఎల్‌విపిఇఐ యొక్క 3వ ట్రయిటరీ ఐ కేర్ సెంటర్. ఇక్కడ గత సంవత్సరం 94,949 ఔట్ పేషంట్లను పరీక్షలు నిర్వహించడం జరిగింది, మరియు 13,719 మందికి ఈ కేంద్రంలో శస్త్రచికిత్సలు నిర్వహించడం జరిగింది, అందులో పరీక్షలు నిర్వహించిన వారిలో 37% మందికి, శస్త్రచికిత్సలు నిర్వహించిన వారిలో 58% మందికి చికిత్సా సేవలను పూర్తిగా ఉచితంగా అందజేయడం జరిగింది. శస్త్రచికిత్సా సేవలు మరింత సమర్ధవంతగా మరియు ప్రభావవంతంగా అందించడానికి, క్యాంపస్‌లో ప్రస్తుతం ఉన్న శస్త్రచికిత్సా గదిని భారతదేశంలో ప్రముఖ పరిశోధన మరియు అభివృద్ధి ఫార్మాసూటికల్స్

కంపెనీ అయిన లౌరస్ ల్యాబ్స్ అందించిన నిధులతో మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు మరియు ఉపకరణాలతో ఆధునీకరించడం జరిగింది.

ఎల్‌విపిఇఐ యొక్క నిస్వార్థమైన సమర్థత విలువలకు కట్టుబడుతూ ఏర్పాటైన ఈ నూతన సదుపాయాలు మరియు మౌలిక సదుపాయాల ఆధునీకరణలు, ఆంధ్రప్రదేశ్ మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో కంటి సంరక్షణ అవసరమైన మరింతమంది ప్రజల అవసరాలను తీరుస్తుంది.

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్‌విపిఇఐ) 1986–87 హైదరాబాద్‌లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్‌విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇనిస్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చి ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణలో ప్రపంచ ఆరోగ్య సంస్థ కేంద్రం మరియు డబల్యూ హెచ్ ఓ మరియు అంధత్వ నివారణ అంతర్జాతీయ ఏజెన్సీలచే సమిష్టిగా నివారించగల అంధత్వ నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమం 'విజన్ 2020' కి ప్రపంచ వనరుల కేంద్రం. తన కార్య నిర్వాహణకై ఎల్‌విపిఇఐకి ఆరు క్రియాశీల విభాగాలున్నాయి – అవి వైద్య సేవలు; విద్య; పరిశోధన; పునారావాసం మరియు దృష్టి అభివృద్ధి సేవలు; నేత్రనిధి; సామాజిక ఆరోగ్యం మరియు గ్రామాలలో విస్తరణ.

ఎల్ వి ప్రసాద్ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భువనేశ్వర్, విశాఖపట్టణం మరియు విజయవాడలలో 3 తృతీయ శ్రేణి కేంద్రాలు ; 18 ద్వితీయ శ్రేణి కేంద్రాలు మరియు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా మరియు కర్ణాటకలలో 176 ప్రాథమిక దృష్టి కేంద్రాలు ఉన్నాయి. సంస్థ వెబ్‌సైట్ www.lvpei.org ను సందర్శించండి.

మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి :

**డా॥ శ్రీదేవి యడవల్లి**
హెడ్– కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,
ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, హైదరాబాద్
ఫోన్ +91 98491 71895, +91 040 23547254, +91 040 30612371;
ఈ మెయిల్ ysreedevi@lvpei.org